ప్రజాశక్తి

గురువారం 11 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





పంచాయతీల్లో అవినీతి మేత

• రికవరీకి మీనమేషాలు • తెరవెనుక ఒత్తిళ్లు



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

జిల్లాలోని రెండు గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, కార్యదర్శులు కుమ్మక్కై ప్రజాధనాన్ని దారిమళ్ళించారు. చేయని పనులకు బిల్లులు పెట్టి కోట్లు, లక్షలు మెక్కేశారు. స్థానికుల సమాచారంతో రికార్డులు పరిశీలించి అవినీతిని నిర్ధారించిన అధికారులు, ఆ తర్వాత అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవడంలో, నెలలు గడుస్తున్నా అవినీతికి గురైన సొమ్ము రికవరీ చేయడంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. ఆయా నియోజకవర్గాల్లో అవినీతిని సహించబోమని చెప్పే కీలక ప్రజాప్రతిధుల అండదండలతోనే అక్రమార్కులు ప్రజాధనాన్ని దిగమింగి దర్జాగా తిరగగలుగుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. మేజర్ గ్రామ పంచాయతీలుగా ఉన్న గన్నవరం, లక్ష్మీపురం గ్రామ పంచాయతీలకు పన్నుల ద్వారా సమకూరే అదాయం అధికంగా ఉంటుంది. ఈ రెండు పంచాయతీల్లోనూ అవినీతి బహిర్గతమై నెలలు గడుస్తోంది. గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం గ్రామ పంచాయతీలో రూ.1,58,12.672 అవినీతి జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. శానిటరీ వర్కర్స్ జీతాలు చెల్లింపులు, శానిటరీ పరికరాలు, ట్రాక్టర్ లీజు, డీజిల్ , పెట్రోల్ వినియోగం తదితర ఐదు హెడ్‌ల ద్వారా ఈ గోల్‌మాల్ జరిగినట్లు గుర్తించారు. ఈ పంచాయతీలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శిపై జిల్లా అధికారులు సరైన చర్యలు తీసుకోలేదనే ఆరోపణలున్నాయి. గన్నవరంలో బాధ్యతల నుంచి తప్పించి పెదకళ్ళేపల్లిలో పోస్టింగ్ ఇచ్చారు. సొమ్ము రికవరీపైన మీనమేషాలు లెక్కిస్తున్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో రూ.36 లక్షలకుపైగా అవినీతి జరిగినట్లు జిల్లా అధికారులు తొలుత నిర్ధారించారు. గ్రామ సర్పంచ్, కార్యదర్శులు ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని అధికారులు నోటీసులు ఇచ్చారు. మరోసారి పరిశీలించి ఈ మొత్తాన్ని రూ.26 లక్షలకు తగ్గించారు.ఈ మొత్తం రికవరీకి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పక్కదారిపట్టిన సొమ్మును రికవరీ చేసి ఆయా పంచాయతీల ఖాతాల్లో తిరిగి జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

పంపిణీకి 50 వేల టిడ్కో ప్లాట్లు

- రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్
- టిడిపి హయంలో నామమాత్రమే నిర్మాణం
- త్వరలోనే గుడివాడలో లబ్ధిదారులకు సిఎం పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ

రాష్ట్రంలో టిడ్కో లేఅవుట్లలో జరిగిన అభివృద్ధిపై పదే పదే టిడిపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై చర్చకు సిద్ధమని, నామమాత్రంగా నిర్మించి ప్రారంభించిన ఫ్లాట్లలో ఒకరైన నివాసం ఉంటున్నారా? అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవార గుడివాడ మల్లాయిపాలెం లేఅవుట్ టిడ్కో ఫ్లాట్లలో జరిగిన అభివృద్ధి పనులను కలెక్టర్ పి.రాజబాబుతో కలిసి మంత్రి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా లే అవుట్ లో జరిగిన అభివృద్ధిని అధికారులు మంత్రి సురేష్‌కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ వైసిపి హయాంలో టిడ్కో లబ్ధిదారులకు రూ.400 కోట్ల రాయితీలతో పాటుగా, రూ.14 వేల కోట్ల అదనపు ఖర్చుతో అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. పూర్తిస్థాయి మౌలిక వసతులతో 50 వేల టిడ్కో ప్లాట్లను నూరు శాతం పూర్తి చేశామన్నారు. ఆదర్శవంతంగా (మిగతా 6లో)



విస్సన్నపేటలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి

సుందరరావు ఆకస్మిక మృతి

- పలువురు ఉపాధ్యాయులు ఘన నివాళి
- సందర్శనార్థం నేడు యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో భౌతికకాయం



సుందరరావు

ప్రజాశక్తి-మైలవరం, విజయవాడ అర్బన్

జి.కొండూరు జిల్లా పరిషత్ స్కూల్‌లో సోషల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి అక్కినేని కృష్ణ సుందరరావు (61) ఆకస్మికంగా మంగళవారం మృతి చెందారు. ఉపాధ్యాయుల సమస్యల పరిషారం కోసం యుటిఎఫ్ నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ఆయన సమరశీలంగా పాల్గొన్నారు. కృష్ణ సుందరరావు భౌతికకాయాన్ని పలువురు ఉపాధ్యాయులు. యుటిఎఫ్ నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణ సుందరరావు మృతిపట్ల యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య తీవ్ర సంతాపం తెలిపారు. సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడిగా ప్రస్తుతం జి.కొండురు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కృష్ణ సుందరరావు పనిచేస్తున్నారన్నారు. నిబద్ధత కల కార్యకర్తగా ఆనాటి నుండి నేటి వరకు (మిగతా 6లో)

ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలి

... వార్త 4లో

ధాన్యం కొనాలని రైతు సంఘం ధర్నా

... వార్త 5లో

గొల్లపూడిలో విషాదం



- ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు అదృశ్యం
- కూలింగ్ కెనాల్‌లో బాలుడి మృతదేహం లభ్యం
- బాలిక ఆచూకీ కోసం వెతుకులాట

ప్రజాశక్తి-భవానీపురం: ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు ఆడుకోవడానికి వెళ్తున్నామని మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లగా బాలుడు ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్‌లో బుధవారం విగతజీవిగా కనిపించాడు. బాలిక ఆచూకీ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది వెతుకుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గొల్లపూడిలోని సుబ్రమణ్యేశ్వర రెసిడెన్సీ ప్లాట్ నెం ఎఫ్-1లో పొనుగుపాటి శ్రీనివాసరావు కుటుంబం నివాసం ఉంటోంది. గొల్లపూడిలోని జడ్‌పిహెచ్ఎస్ స్కూల్లో కుమారుడు శ్రీకార్తికేయ (11) ఐదో తరగతి, కుమార్తె సహస్ర రెండో తరగతి చదువుతున్నారు. ఈ నెల 9వ తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో ఆడుకోవటానికి బయటకు వెళుతున్నామని చిన్నారులిద్దరూ తల్లికి చెప్పి వెళ్లారు. రాత్రి 9.30 గంటలైనా పిల్లలు ఇంటికి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ కానరాలేదు. అపార్టుమెంట్ వాచ్‌మెన్ బుధవారం ఇంటికి దగ్గరలో ఉన్న విటిపిఎస్ కెనాల్ దగ్గరకు వెళ్లి వెతుకుతుండగా కెనాల్ పక్కన రెండు జతల పిల్లల చెప్పులు కనిపించాయి. దీంతో శ్రీనివాసరావు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది కెనాల్ కాలువలో వెతగ్గా శ్రీకార్తికేయ మృతదేహం లభ్యమైంది. సహస్ర ఆచూకీ మాత్రం కనిపించలేదు. పోలీసులు శ్రీకార్తికేయ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భవానీపురం సిఐ సలాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీకార్తికేయ



సహస్ర

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఆందోళన



సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చందర్లపాడు :చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో రూ.కోటి 60 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని అందజేసిన దాతలు వంకాయలపాటి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ప్రత్యేకంగా శాలువతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ముప్పాళ్ళ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం వలన పరిసర గ్రామాలైన గుత్తవారి పాలెం, అడవిరావులపాడు, కేతవీరునిపాడు, మునగాలపల్లి గ్రామాలలో వోల్టేజ్ సమస్య పరిష్కారం కావడంతో పాటు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ జి భార్గవ శ్రీనివాసరావు, ఏడీఈ రమేష్ బాబు, ఏఈ పూర్ణచంద్రరావు, ఏడీఈ ప్రభు, ఏఈ దిబ్బయ్య, ఎంపీటీసీ నల్లాని రమాదేవి సాయి పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-మైలవరం : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎస్ పొందుగుల తెలుగు ఉపాధ్యాయుడు ఓం ప్రకాష్ అన్నారు. మైలవరం శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మూడో రోజు అయిన బుధవారం విద్యార్థినీ, విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరిగిన చొక్కా అయిన తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాల గురించి వాటి యొక్క ప్రాముఖ్యత ను విసిదేకరించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల సిబ్బంది సయ్యద్ అహ్మద్, రాంబాబు,రాజేంద్రప్రసాద్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం** : మండలంలోని పెనుగొలను, గంపలగూడెం గ్రామాల్లో గల గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరం రెండవ కొనసాగింది. ఆయా గ్రంథాలయాల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఆటలు, కథలు, వివిధ మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే కార్యక్ర మాలు నిర్వహించినట్లు జ్యోతిర్మయి, సుంకర నాగేశ్వరరావులు తెలిపారు.

నేరాల నియంత్రణపై పోలీసుల విస్తృత ప్రచారం



ప్రజాశక్తి-విజయవాడ : పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్ , డైయల్ 100, 112, దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వంటి విషయాలపై దిశా అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇదే విధంగా గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ పేట, పాత గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాల లోని వివిధ ప్రదేశాలలో చేరువ వాహనం ద్వారా పోలీసు అధికారులు చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలపై, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై చిన్న చిన్న వీడియోల రూపంలో స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



విజయవాడలో...

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై విజయవాడ రూరల్,రామవరప్పడు వంతెన సెంటర్లో బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ. వేంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొడుతుందని, పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం పని చేయనీయకుండా సర్క్యులర్ నెంబర్ 1214 ఇచ్చిందన్నారు . బోర్డు నిధులు సైతం వాడుకుంటున్నదని ఆరోపించారు .వాటి వల్ల లక్షలాది మంది కార్మికులు పరిహారాల కోసం దరఖాస్తు చేసుకొని పడిగాపులు కాస్తున్నారు. వేలాదిమంది కార్మికులు సంక్షేమ బోర్డు లో పేర్లు నమోదు చేసుకొని గుర్తింపుకార్డులు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు . ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులు గోడు వినిపించడ%శీ% లేదు. ఎన్నడూ లేనంతగా ఇసుక సిమెంట్ కంకర్ లాంటి నిర్మాణ మెటీరియల్ ధరలువిపరీతంగాపెరిగిపోతున్నాయి వీటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీనివల్ల నిర్మాణ కార్మికులకు పనులు తగ్గిపోయి పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారు. తక్షణమే ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు పని చేయించి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కరించాలని,పథకాలు నిలిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యర్ 1214న ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులు తిరిగి చెల్లించాలని, ఇసుక సిమెంట్ స్టీల్ తదితర నిర్మాణం మెటీరియల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ నాయకులు అర్జున్ ఇతర కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ అర్బన్** : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిరక్షణకై సిఐటియు నిరసన కార్యక్రమాల్లో భాగంగా కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో గురునానక్‌నగర్ కాలనీ చిప్పింగ్ నిర్మాణ కార్మికుల సెంటర్‌లో బుధవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా నగర నాయకులు వి.బి. రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో విజయవాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి వై.ఏడుకొండలు, ఆఫీసర్‌బేరర్స్ పి.అప్పలస్వామి, సీతమ్మ, నాయుడు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- నందిగామ** : కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ మండలం కొణతమాత్మకూరు గ్రామంలో స్కూల్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు పని చేయించి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కరించాలని కోరారు. పథకాలు నిలిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యర్ 12 14న ఉపసంహరించు కోవాలన్నారు. ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులు తిరిగి చెల్లించాలని కోరారు. పెన్షన్ స్కాలర్‌షిప్ గహ నిర్మాణ లోన్లు వంటి పథకాలు అమలు చేయాలని కోరారు. ఇసుక, సిమెంట్ , స్టీల్ తదితర నిర్మాణం మెటీరియల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండలం కొణతమాత్మకూరు గ్రామ కార్యదర్శి షేక్ లాల్ బాషా, యర్రంశెట్టి కష్ణ, నాగుల్ మీరా, దుర్గ బడే మియా , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు** : భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాత సినిమా హాల్ సెంటర్ నందు కార్మికులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ముందుగా ఈకార్యక్రమాని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్ర మంలో భవన నిర్మాణ కార్మికులు నరసింహారావు, వెంకటేశ్వరరావు, తిరుపతిరావు పలువురు కార్మికులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చందర్లపాడు:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై చింతలపాడు మెయిన్ సెంటర్ నందు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు చందర్లపాడు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం పని చేయనీయకుండా సర్క్యులర్ నెంబర్. 12,14 విడుదల చేసిందన్నారు.. బోర్డు నిధులు జీవో 17 విడుదల చేసి వాడుకుంటున్నదని అన్నారు. ఎన్నడూ లేనంతగా ఇసుక సిమెంట్ కంకర్ లాంటి నిర్మాణ మెటీరియల్ ధరలువిపరీతంగాపెరిగిపోతున్నాయి, వీటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ నాయకులు బి కోటేశ్వరరావు, బి నాగరాజు,తోట శీను, ఎస్.కె మౌలాలి,జి సాంబయ్య పిట్టా శీను తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో...



చందర్లపాడులో..

నిందితులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేపై హత్యా ప్రయత్నం చేసిన దోషులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీ ఇంచార్జి మహమ్మద్ దాదా సాహెబ్ అధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పార్టీ అభివద్ధికి అకుంఠిత దీక్షతో పని చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి అసూయ ద్వేషాలతో, కుట్ర హత్య రాజకీయాలకు పన్నాగం పన్ని మే 6 వ తేదీ చిత్తాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మణికంఠ రాథోడ్ సహాయంతో మల్లికార్జున్ ఖర్గే, సతీమణితో సహా కుటుంబ సభ్యులను హతమార్చుటకు కుట్రపన్నారన్నారు. మణికంఠ రాథోడ్ మాట్లాడిన ఆడియో రికార్డింగ్ యావత్ దేశ ప్రజలు విన్నారని చెప్పారు. అన్ని దినపత్రికలు, వార్తా చానల్స్ లో ప్రచారం జరిగిందని పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాలను వ్యతిరేకించే ఎవరినైనా హతమార్చే చరిత్ర బీజేపీదని అన్నారు. హత్య ప్రయత్నం దోషులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఫిరోజ్ బేగ్, డిసిసి మీడియా చైర్మన్ ఊటుకూరి శాంతిరాజు, పెడన అసెంబ్లీ ఇంచార్జ లింగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో వాళ్ళు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైల్డ్ హుడ్ గ్రూపుకు గ్రూప్ అధ్యక్షులు మతి శ్రీనివాసరావు తల్లిదండ్రులైన మత్తి సీతారామయ్య గోవర్ధన్ అమ్మ దంపతుల చేతుల మీదుగా సీఏ చదువుతున్న తుంగల సంగీత అనే విద్యార్థినికి పుస్తకాలు కొనుగోలు నిమిత్తం రూ అయిదు వేల సహాయం అందజేశారు. బుధవారం సంస్థ కార్యా లయం వద్ద జరిగిన కార్యక్రమంలో జరిగిన కార్యక్రమాల్లో సంగీత కు ఈ మొత్తం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రూప్ అధ్యక్షులు శ్రీనివాసరావు తో పాటు ప్రధాన కార్యదర్శి అడ్మిన్ లీలా కష్ణ దివి అవనిగడ్డ శాఖ అధ్యక్షులు గోపాలకష్ణ యా సం శోభన్ బాబు గంట శ్రీను కమ్మిలి ప్రసాద్ దామెర్ల ఏడుకొండలు హనుమంత్ శ్రీనివాస్ అన్నపరెడ్డి కష్ణ డాక్టర్ కష్ణమోహన్ మిత్రబందం పాల్గొన్నారు.



దేశ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్న బిజెపి

ప్రజాశక్తి-గుడివాడ : వచ్చే ఎన్నికలల్లో బిజెపి, వైకాపాలకు ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పాడం ఖాయమాని సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజవర్గ సమావేశాన్ని అర్‌టిసి ఎంప్లయిాస్ యూనియన్ నాయకలు వెంకటరమణ అధ్యక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ప్రసాద్, నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాలు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి దేశా సంపదను ప్రైవేట్ కంపెనీలకు దారదత్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహనరెడ్డి రాష్ట్రని అప్పుల ఉబీలోకి నెట్టి, తాన అనుమయులతో ఇసుక దోపిడి, మట్టి దోపిడినే కాకుండా రియల్ దందాలు నిర్వహించి ప్రజలను మోసం చేస్తునరన్నారు. నేడు రాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ ఉదోగ్యులకు ప్రతి నెల జీతాలను కూడా ఇవ్వకకుండా బటన్ ప్రజలను బలిపశువులను చేస్తునరన్ని విమర్శించారు. నేడు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వలు ప్రశ్నించే వారిపై ఆక్రమ కేసులతో ఉద్యమాలు చేయాకుండా అణిచి వేస్తునరన్నారు. ప్రధాని మోడి, కానీ, జగన్‌మోహనరెడ్డిలు ఇప్పటి వరకు దోచుకోవడం, దాచుకోవడం తప్పు చేసింది ఏమిలేదని దుయాబట్టారు. ప్రజలు ఇలాంటి నాయకులకు బుద్ది చేపేందుకు పోరాటలు చేయడానికి సిద్ధం ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు చింతలూరి సత్యనారాయణ, దుంపల వెంటకనరసింహరావు, గుడి పూడి బాబురావు, పి.రంగారావు, మేడేపల్లి పద్మారావు, మేకాల గణపతి, మళ్ళీబోయిన సత్యనారాయణ, పాలకొండ బాపనయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మొవ్వ : ఉపాధి హామీ కూలీలకు నిబంధనల మేరకు పూర్తి స్థాయిలో పని కల్పించాలని లేదా ఉపాధి హామి చట్టప్రకారం నిరుద్యోగ భృతి అందించాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు నేతృత్వంలో ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేశారు. బుధవారం మొవ్వ మండలం అవిరిపూడి గ్రామంలోని గ్రామసచివాలయం వద్దకు చేరుకున్న ఉపాధి కూలీలు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ ఇన్‌చార్జి కార్యదర్శి ప్రత్యూషకు అందించారు. ఈ సందర్భంగా శీలం నారాయణరావు మాట్లాడుతూ అవిరిపూడి గ్రామములో 362 మందికి జాబ్ కార్డులు ఉండగా గత ఏడాది సగటున కేవలం డెబైపనిదినాలు ఈ ఏడాది కేవలం 50 పని దినాలు మాత్రమే పని కల్పించారని, పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించాలని లేకుంటే ఉపాధిహామీ చట్టప్రకారం నిరుద్యోగభృతి అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు 600 రూపాయిల వేతనంతో 200 పని దినాలు కల్పించాలని, గతంలో మాదిరిగా పలుగు పార మంచినీళ్ళకు ఇచ్చే అదనపు విలువ వేసవి అలవెంసులు ఇవ్వాలన్నారు. మేట్లకు ఇచ్చే పారితోషకం కొనసాగించటంతోపాటు ఆన్‌లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేసి గతంలో మాదిరిగా ప్రత్యక్షంగా హాజరు నమోదు చేసుకోవాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ వేతనం రూ.26000లకు పెంచాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్‌లతో రూపొందించిన వినతి పత్రాన్ని ఏపి కౌలు రైతుల సంఘం నేతలు శీలం నారాయణరావు, డి రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జొన్నలగడ్డ భాస్కరరావు గారి సమక్షంలో సచివాలయ ఇన్‌ఛార్జి కార్యదర్శి ప్రత్యూషకు అందించి తమ అభ్యర్ధనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మేట్లు కె. లక్ష్మీనాంచారమ్మ, కె. పార్వతి, డి. నాగలక్ష్మి, ఎస్. రజనీ, ఎస్. నారాయణ తదితరులతోపాటు వందల సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



అధికారిక ఉత్తర్వులతో పని చేయించాలి : ప్యాఫ్టో

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ అధికారిక ఉత్తర్వుల ద్వారా నే ఉపాధ్యాయులతో వేసవి సెలవుల్లో పనిచేయించాలని ప్యాఫ్టో కృష్ణా జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ప్యాఫ్టో ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు ఎస్ సి ఇఆర్‌టి నిర్దేశించిన బాధ్యతలను కానీ, వి లవ్ రీడింగ్ కార్యక్రమాలకు కానీ, పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అదనపు తరగతుల కు సంబంధించి గాని ఉపాధ్యాయులకు ఏ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాత పూర్వక ఆదేశాలు జారీ చేయలేదన్నారు. కావున పై పనులకు సంబంధించి విద్యాశాఖ కమిషనర్ నుండి, డీఈవోల నుండి ప్రధానోపాధ్యా యులు ద్వారా ఉపాధ్యాయులకు రాతపూర్వక ఉత్తర్వులు అందచేయాలని,డిమాండ్ చేశారు ఎటువంటి అధికారిక ఉత్తర్వులు ఇవ్వకుండా ఈ కార్యక్రమాలకు సంబంధించి మొత్తం సెలవులలో పని చేయించుకోవడం సరికాదన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్యాఫ్టో కృష్ణా జిల్లా చైర్మన్ బి. లంకేష్, సెక్రటరీ జనరల్ డి.అశోక్ కుమార్, ట్రెజరర్ ఏ ఆర్ అస్లాం, ప్యాఫ్టో జిల్లా కార్యవర్గ సభ్యులు జె. లెనిన్ బాబు, ఎ.సుబ్రహ్మణ్యం, కె సురేష్, వెంకట్రావు తదితరులు ఉన్నారు .

నీటి పన్ను పెంపు ఆలోచన విరమించుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు నగరపంచాయతీ పరిధిలో నీటి పన్ను పెంచాలన్న ప్రతిపాదన వద్దని కౌని లర్లు అభిప్రాయం వ్యక్తంచేశారు. చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఏజెండాలోని పలు అంశాలను ఆమోదించారు. వాటర్ మోటార్లకు విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తున్న పరిస్థితుల్లో నీటి పన్ను పెంచవలసి వస్తుందేమో అన్న చైర్మన్ ప్రతిపాదనపట్ల కౌన్సిలర్లు విముఖత తెలిపారు. మార్చిలో నిర్వహించిన రోజువారీ ఆశీలుపాట రద్దుచేసి తిరిగి మే నెలలో నిర్వహించడం వల్ల గతంలో కంటే వెయ్యి రూపాయలు అధికంగా పాట వచ్చినప్పటికి అప్పటి గుత్తేదారుకు పాట రద్దుచేయడం వల్ల అప్పటినుంచి ఇప్పటివరకు రూ.1.50 లక్షల ఆదాయం నగరపంచాయతీ కోల్పోయిందని టీడీపీ కౌన్సిలర్ పంద్రాజు సుధా రాణి ఆందోళన వ్యక్తంచేశారు. పట్టణంలో పందుల బెడద ఎక్కువగా ఉందని నిర్మూల నకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

ప్రశాంతంగా పాలిసెట్ అర్హత పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఏపీ పాలిసెట్ 2023 అర్హత పరీక్షలు అవనిగడ్డలోని నాలుగు సెంటర్లలో బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు. అవనిగడ్డ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎన్ఆర్‌ఐ వికాస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్లో 137 మంది విద్యార్థులకు గాను 127 మంది హాజరు కాగా పదిమంది గైరాజరయ్యారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లో 130 మందికి గాను 119 మంది విద్యార్థులు హాజరు కాగా 11 మంది గైరాజరయ్యారు. కాగా సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సెంటర్లో 133 మందికి గాను 125 మంది హాజరు కాగా 8 మంది గైరాజరయ్యారు ఎన్నారై వికాస్ పాఠశాల సెంటర్లో 50 మందికి గాను 49 మంది హాజరు కాగా ఒకరు గైరాజరయ్యారు. మొత్తం నాలుగు సెంటర్లలో 532 మందికి గాను 493 మంది హాజరు కాగా 39 మంది గైర్హాజరయ్యారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. విద్యాశాఖ రీజినల్ డైరెక్టర్ ఖాజావలి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించగా తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ, ఎంఈఓ ఎస్ శివశంకరరావు, డిప్యూటీ తాసి ల్దార్ మండల కేశవి, పరీక్షల ఏర్పాట్లను పరివేక్షించారు.



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ముగిసిన జాతీయస్థాయి నాటిక పోటీలు



మొదటి బహుమతి అందుకున్న అతీతం నాటక బృందం

ప్రజాశక్తి-గుడివాడ : కృష్ణా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, కళాపరిషత్‌ల అధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి నాటిక పోటీలు మంగళవారం రాత్రితో ముగిశాయి. స్థానిక ఎస్‌పిఎస్ ఉన్నత పాఠశాలలోని కఠారి సత్యనారాయణ కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటికి పోటీలలో కృష్ణ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ జరిగిన జాతీయస్థాయి నాటికల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి అభినయ ఆర్ట్స్, గుంటూరు వారి అతీతం సాంఘికనాటికు రూ. 26వేలు, రెండవ బహుమతి శ్రీకాకుళం జిల్లాకు చెందిన బోరివంక గ్రామానికి చెందిన కొత్త పరిమళం అనే నాటికాకు రూ.25వేలు, మూడవ బహుమతిని అరవింద్ ఆర్ట్స్, తాడేపల్లికి చెందిన మనస్విని సాంఘిక నాటిక రూ.24వేలు నగదును కృష్ణా ఆర్ట్స్ అధ్యక్షులు పి.వి సత్యనారాయణ, కార్యదర్శి ఎ.ఎస్.వి ప్రసాద్, సమన్వయకర్త ఆర్.వి.ఎల్. నరసింహారావు, ఆర్థిక కార్యదర్శి డి.చంద్రశేఖర్, శీరం శ్రీనివాసరావులు అందజేశారు. ఈ నాటికలకు న్యాయ నిర్ణేతలుగా రాయపాటి ఆశీర్వాదం, కళ్ళు శ్రీనివాస్, సుఖమంచి మల్లికలు వ్యవహరించారు.

రాష్ట్రస్థాయి టి-20 క్రికెట్‌టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : విద్యార్థులు చదువుపై శ్రద్ధతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకుంటే శారీరకంగా ధారుడ్యం పెరుగుతుందని గుడివాడ డియస్‌పి పి.శ్రీకాంత్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం ఆవరణలో స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి టి.20 ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ యువత పక్కదారి పట్టకుండా క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఆలోచన చిన్నతనం నుండి రావలన్నారు. క్రీడల పట్ల ఆశక్తి పెంచుకుని నచ్చిన క్రీడలో రాణించాలన్నారు. తొలుత స్టేడియం ఆవరణలోని ఎన్‌టిఆర్ విగ్రమానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, సభ్యులు బి.తిరుపతయ్య, నెరుసు శేషగిరిరావు, వల్లభనేని లక్ష్మీకృష్ణవరప్రసాద్, దొప్పలపూడి రవికుమార్, కిలారపు రంగప్రసాద్, ప్రవీణ్‌కుమార్‌జైన్, పిన్నమనేని వెంకటరామయ్య, స్టేడియం మేనేజర్ ఎం.సత్యనారాయణ, సిబ్బంది, క్రీడాకారులు, కోచ్‌లు, పి.ఇ.టిలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో అపార జ్ఞానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : పుస్తక పఠనం అలవాటుగా చేసుకుని జ్ఞానం పెంపొందించుకోవాలని గ్రంధాలయ అధికారి బి.రమణి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులచే గ్రంధాలయ ఆవరణలో పుస్తకపఠనం చేయించారు. పుస్తకాల వివరాలు తెలియచేసి ఏపుస్తకం ఎందుకు సంబంధిం చిందో తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం వేసే విధానాన్ని ఉపాధ్యాయుడు బి.ప్రకాశ్ నేర్పించి వారిచేత బొమ్మలు గీయించారు. ప్రజాశక్తి ఘంటసాల : విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహద పడతాయని కొడాలి శాఖా గ్రంథాలయాధికారి ఎం.సుబ్బారావు తెలిపారు. బుధవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులచే పుస్తక పఠనం గావించారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలకు లెమన్ అండ్ స్పూన్ ఆటల పోటీలను నిర్వహించారు. శ్రీకాకుళం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి దారా సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తక పఠన కార్యక్రమం జరిగింది. పాఠకులు పాల్గొన్నారు. ఘంటసాల శాఖా గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన రాయించటం, క్యారమ్ బోర్డు ఆడించటం, క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎం.శరత్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పదము శ్రేణి గ్రంథాలయంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులకు వివిధ విభాగాలలో శిక్షణ ఇచ్చారు. ఇందులో పుస్తక పఠనం కథలు చెప్పడం కథలు చదవడం డాన్స్ తెలుగు పద్యాలు పాటలు పాడటం నేర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుడిసే విష్ణు ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థు లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్ర స్థాయిలో వత్తి విద్యా కోర్సుల్లో 1000 మార్కులు కు 985 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని సాధించిన మచిలీపట్నం లోని లేడి యాంప్తిల్ కళాశాల విద్యార్థిని కుమారి కె రీజ్వానా కు 5000/- వేల రూపాయలు నగదు కొల్లు రంగా బుధవారం అందచేశారు. తన తండ్రి లేటు కొల్లు హర నాథ్ బాబు జ్ఞాపకార్థం మచిలీపట్నం విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు రావడం పట్టణాని కె గర్వకా రణం అన్నారు. ప్రిన్సిపాల్ బనంపూడి ఆనంద్ కుమార్, అధ్యాపకులు లంకిశెట్టి హరిబాబు,ముస్తఫ్ ,ప్రవీణ్, పార్వతి, కళ్యాణి పాల్గొని తమ విద్యార్థిని గుర్తించి నగదు బహుమతి అందించిన కొల్లు రంగాకు కతజ్ఞతలు తెలిపారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో నందు గురువారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతరావు తెలిపారు. బుధవారం డిపో కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు కావున అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సలహాలు సూచనలు ఫోను ద్వారా ఇవ్వవలసినదిగా తెలియజేశారు. ప్రయాణికులు 99 59 22 54 66 నెంబర్లకు ఫోన్ చేయవలసిందిగా డిఎం కోరారు

హిందూస్థాన్ లీవర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని రామచంద్రపురం సమీపంలో ఏర్పాటు చేసిన హిందుస్థాన్ లీవర్ వ్యాపార సంస్థ ఉత్పత్తులకు సంబంధించిన డిస్ట్రిబ్యూటర్ సెంటర్ ను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు. బొప్పన వెంకటరమణ కుమారుడు బొప్పన సాయి నూతనంగా ఏర్పాటుచేసిన ఈ వ్యాపార సంస్థను ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల వ్యవసాయ విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రామచంద్రపురం సర్పంచ్ వాకా రమేష్, ఎంపీటీసీ సభ్యులు బడే రమాదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు బడే వెంకటేశ్వరరావ పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : కాటూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు గృహ, వ్యవసాయ వినియోగానికి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సీహెచ్ రాం బొట్లు ఒకప్రకటనలో తెలిపారు. జగనన్న కాలనీకి కొత్తగా విద్యుత్ లైను వేయు కారణంగా సబ్ స్టేషన్ పరిధి గ్రామాలైన కాటూరు, రాజుపేట, కడవకొల్లు, పొట్లపాడు, వీరవల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభం



ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నగర పంచాయతీ పరిధిలోని డివిఆర్ కాలనీ, అనాసాగరం లో రూ 2కోట్ల 70 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ భారత్ అర్బన్ హెల్త్ వెల్నెస్ సెంటర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్,ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు తో కలిసి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు బుధవారం రాత్రి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ అర్బన్ హెల్త్ వెల్నెస్ సెంటర్ 2 కోట్ల70 లక్షల వ్యయంతో ప్రభుత్వం నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ద్వారా సాధారణ ప్రజలకు కూడా కార్పొరేట్ వైద్యం అందేల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ద్వారా పేషంట్ రాగానే వారి పూర్తి వివరాలు కంప్యూటర్ నందు నమోదు చేసి వారికి ప్రత్యేకంగా ఒక ఐడి ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. పేపర్ రహిత వైద్యం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మొత్తం 170 రకాల మందులు ద్వారా 60 రకాల రక్త, వివిధ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దానికి తగిన పరికరాలు నెలకొల్పడం జరిగిందని తెలిపారు. డిహెచ్ఎంఓ సుభాషిని మాట్లాడుతూ ఇటువంటి సౌకర్యాలతో ఏర్పాటు చేసిన వైద్యశాలను గతంలో లేవని పూర్తి సౌకర్యాలతో ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్ ద్వారా అన్ని రకాల వైద్య సదుపాయాలు పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రబాబు,మున్సిపల్ కమిషనర్ జయరాం, నందిగామ తాసిల్దార్ నరసింహారావు,డాక్టర్ సురుచి,డాక్టర్స్ వివిధ హెూదాల్లో ఉన్న ఉద్యోగులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ : మండలంలోని రుద్రవరం గ్రామంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులను జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య అభినందించారు.మాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణతలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా 600 మార్కులకు గాను 572(96%) మార్కులు సాధించిన అరవింద్, ముప్పాళ్ళ గురుకుల బాలికల పాఠశాలలో స్రవంతి 600 మార్కులకు గాను 472 (79%) మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ప్రతిభ ఉంటే చదువుకు పేదరికం అడ్డు రాదని రుద్రవరం గ్రామానికి చెందిన విద్యార్థులు రుజువు చేశారని పేర్కొన్నారు. వారి చదువుకు ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులను విద్యార్థులను శ్రీరాం తాతయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి), చెరుకూరు సాంబశివరావు, హైమారావు, ఉప్పు కొండూరు గురు ప్రసాద్, కొండ్రగంటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్ పరీక్షలు

ప్రజాశక్తి- నందిగామ : 2023 పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షలు నందిగామలో బుధవారం ప్రశాం తంగా జరిగాయి. మొత్తం 15 31 విద్యార్థులకు గాను 13 64 మంది విద్యార్థులు హాజరైనారు. 777 మంది బాలురు 587 మంది బాలికలు పరీక్షలు రాశారు. పట్టణంలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను డాక్టర్ బి నాగేశ్వరావు ఎం సంజీవరావులు పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆరోగ్య కార్యకర్త ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య సౌకర్యాలు అందించారు. మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 43వ డివిజన్‌లో ఎప్పటినుంచి సైడు కాలువలు, రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చొరవతో తారురోడ్ల నిర్మాణం పనులు బుధవారం చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి మాట్లాడుతూ 43వ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్, సీతరెడ్డి కాలనీలలో సరైన కాలువలు, రోడ్లు లేక చాలాకాలం నుండి అభివద్ధి నోచుకోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరవాత గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమలో భాగంగా మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పర్యటనకు వచ్చిన సందర్భంలో స్థానిక ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నేపథ్యంలో వెంటనే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి అభివృద్ధి పనులు పూర్తికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అమత్ పదకంలో భాగంగా మంచినీటి పైపులు అండర్ గ్రౌండ్‌లో వేయటం జరిగిందన్నారు. రోడ్ ఇరువైపులా సైడ్ కాలువలు నిర్మించి, తారు రోడ్లు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డికి అభినందనలు తెలిపారు.

ఐద్వా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పైపుల్ రోడ్ సెంటర్‌లో మహిళా సంఘం నాయకులు మోటూరు ఉదయం పేరు మీద చలివేంద్రంను నిర్వహిస్తున్నామనిఐద్వా జిల్లా కార్యదర్శి కె. శ్రీ దేవీ, సెంట్రల్ కార్యదర్శి జి. ఝాన్సీలు అన్నారు. బుధవారం ఆవుటుపల్లి. శ్రీనివాసు, నీరజా దంపతుల కుమారుడైన సూర్య జ్ఞానేశ్వర్ పుట్టిన రోజు సంద ర్భంగా 200 వందల మంది కి మజ్జిగ పంపిణీ చేశారు. మహిళా సమస్యల పట్ల నిరంతరం జరిగే పోరాటాలలో ముందుంటామని శ్రీదేవి అన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు లింగాల.నిర్మల , సి.హెచ్. అరుణ, చంద్రమణి, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

కోదండ రామస్వామి పదో వార్షికోత్సవం

ప్రజాశక్తి-గంపలగూడెం : మండలంలోని ఊటుకూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయ పదవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా పల్లకి ఉత్సవం, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలపాటి ఉమా మహేశ్వరరావు రామిశెట్టి జయరాజులు పల్లకి మోసిన వారిలో ఉన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -తిరువూరు : ప్రతి విద్యార్థి కేవలం టీవీ, సెల్ ఫోన్లతో కాలక్షేపం చేయకుండా మంచి పుస్తకా లు చదవటం ద్వారా వేసవి సెలవు లను సద్వినియోగం చేసుకోవాలని ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం కన్వీ నర్ ఎం.రాంప్రదీప్ సూచించారు. మండలంలోని గానుగపాడులో చదవటం మాకిష్టం కార్యక్రమంపై బుధవారం జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలని చదవటం వల్ల జీవి తంలో వచ్చే అనేక అవరోధాలను సులభంగా అధిగమించ వచ్చన్నారు. పెద్దలు ఇచ్చే పాకెట్ మనీతో మంచి పుస్తకాలని కొనడాన్ని ఒక అలవాటు గా చేసుకోవాలని తెలిపారు.

డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల లో డ్రగ్స్ వాడకం పై బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శశిధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో. పాల్గొన్న యస్ ఈ బి సీఐ కాత్యాయని మాట్లాడారు. ముఖ్యంగా యువత మానసిక బలహీనత వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడతారని, ఆ తరువాత ఇది ఒక వ్యసనం గా మారుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడటం వల్ల జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, మన మైండ్ మన కంట్రోల్ ఉండదని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని సాధించటం తో పాటు ప్రతి ఒక్కరికి డ్రగ్ వాడటం వల్ల కలిగే నష్టాలను తెలియ చేయటానికే ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ అఫ్ హానర్ గా విచ్చేసిన ఎండిఒ బాల



శంకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి మాదక ద్రవ్యాల బారిన పడకుండా చదువు పై దష్టి సారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ కె. రామ్మోహన రావు , సిబ్బంది పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి అందజేత

ప్రజాశక్తి-నందిగామ : మంగళవారం రాత్రి జరిగిన శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరునాళ్ల మహెూత్సవంలో భాగంగా పశు ప్రదర్శన ఎడ్ల బండ లాగుడు పోటీల్లో విజేతలకు బహుమతి పంపిణ చేశారు. ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండి రామకష్ణ ప్రకటించిన ప్రైజ్ మనీ 12 వేల రూపాయలు అందించడానికి వచ్చిన రాష్ట్ర సీనియర్ జనసేన పార్టీ నాయకురాలు కె రమాదేవి అడవి రావులపాడు నుంచి జనసైనికుల ర్యాలీతో లింగాలపాడు అమ్మవారిని దర్శించుకుని తదుపరి ప్రైజ్ మనీ ఎడ్ల పందాలు విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గం నాయకులు నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జనసైనికులు అభిమానులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతు పేట మారం పుల్లారావు షాప్ వద్ద వేసవికాలం దష్టిలో పెట్టుకొని బుధ వారం ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా అధికారి నందిగామ నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షులు జల్లా వెంకటేశ్వరావు ,కార్యదర్శి పంతంగి హనుమంతరావు, కోశాధికారి కొప్పు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి కంచికచర్ల : ఉపాధి కూలీలకు బకాయిలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంచికచర్ల మండలం కొత్తపేట బత్తినిపాడు మొగులూరు ఎస్ అమరవరం వేములపల్లి గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి బందం ఉపాధి హామీ పథకం యాత్ర పేరుతో పాధి హామీ కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ గత సంవత్సరములో నాలుగు వారాలు ఈ సంవత్సరంలో రెండు వారాలు బకాయిలు రావాలని అధికారుల అడుగుతుంటే బకాయిలు లేవని చెబుతున్నారని గట్టిగా అడిగితే బెదిరిస్తున్నారని వారంలో ఆరు రోజులు పని చేస్తే మూడు నాలుగు రోజులకే కూలి జనరేట్ అవుతుందని మిగతా రోజులు ఏమవుతుందో అడిగిన సమాధానం లేదని వారు అన్నారు అదేవిధంగా పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని రెండు పూటలా పనిచేయటం వల్ల ఎర్రటి ఎండలో మండిపోతున్నామని రెండు పూటలా పని విధానం రద్దు చేయాలని వారన్నారు అమరవరం గ్రామంలో వంద రోజులు పని చాలటంలేదని అదనంగా ఉపాధి హామీ పని దినాలు పెంచాలని ,చేసిన పనికి ఎంత పడిపోయాని తెలియాలంటే ఫే స్లీప్ లు ఇవ్వాలని,మేట్లు కు శిక్షణ ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, శ్రీనివాసరావు, వెంకట్, సంగమేశ్వర రావు చిట్టిబాబు,



కష్ణయ్య, లక్ష్మి కుమారి, బాబురావు మరియు మేట్లు కూలీలు తదిత,రులు పాల్గొన్నారు

కష్టపడి చదివితే విజయం తథ్యం : జెసి

ప్రజాశక్తి-గన్నవరం

అపజయాలకు కృంగిపోక పాజిటివ్ దక్పథంతో క్రమం తప్పక కష్టించి పనిచేస్తే విజయం తప్పక సాధిస్తారని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సిన్వార్ ఉద్బోధించారు. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా తరగతులను గొల్లనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆల్బర్ట్ ఐన్ స్టీన్ వంటి మేధావులంతా అపజయాలు ఎదురైనా నిరాశ చెందక చేసే పని పట్ల పూర్తి అంకిత భావాన్ని ప్రదర్శించి గుర్తించబడ్డారన్నారు. ఈ మూడు నాలుగు వారాలూ క్రమం తప్పక ప్రత్యేక శిక్షణా తరగతులకు హాజరవుతూ ఉపాధ్యాయుల సహకారంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖాధికారి బి.శ్రీనివాస్, తహశీల్దార్ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట్,సి.ఆర్పీ కాంద్రు మోహనరావు, పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జెసి

గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న వైఎస్సార్ కాలనీల్లో గృహ నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎం.నాగిరెడ్డి కోరారు. మండల కేంద్రమైన పెదపారుపూడి సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెదపారుపూడి గ్రామంలోని విజయవాడ రోడ్డులో 39 ప్లాట్లు ఉండగా 10 మాత్రమే ప్రారంభించారన్నారు. మిగిలినవి 29 త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో 46 ఉండగా 31 ప్రారంభించారన్నారు. మరో 15 ప్రారంభించి పూర్తి చేయాల్సివుందన్నారు. ఈదుల మద్దాలలో 86 ఉండగా 31 ప్రారంభించారనానరు. మిగిలినవి 55 ప్రారంభించి పూర్తి చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో లబ్ధిదారులకు, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సప్పిడి సమీరా కిషోర్, హౌసింగ్ ఏఈ మల్లికార్జున రావు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఏపీఎం వసంతరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగిరెడ్డి



ధర్నాలో పాల్గొన్న రైతులు

ధాన్యం కొనాలని రైతు సంఘం ధర్నా

ప్రజాశక్తి-చల్లపల్లి

రైతుల వద్ద ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఎపి రైతు, కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు బుధవారం ధర్నా నిర్వహించారు. చల్లపల్లి, మోపిదేవి మండలాలకు చెందిన రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఆఫ్‌లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేసి రైతులకు మద్దతు ధర అందించాలని కోరారు. ఆన్ లైన్ నిలిచిపోయిన 31 రోజుల కాలంలో, వర్షాల సమయంలో అధికారులు, ఆర్‌బికె వారి సూచన మేరకే రైతులు ఆఫ్ లైన్ లో ధాన్యం తోలారన్నారు. 100 రోజులు దాటినా నేటికీ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఆఫ్‌లైన్‌లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేస్తామన్న హామీలను అమలు చేయకుండా రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రాలు మిల్లర్ల భరోసా కేంద్రాలుగా మారాయని ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు వాకా రామచంద్ర రావు విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం మద్దతు ధరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. అప్పులు చేసి పంటలు పండించిన రైతులు నేడు అకాల వర్షాలతో పంటలను తీవ్రంగా నష్టపోయారన్నారు. అందిన కాడికి అప్పులు చేసి ఆరుగాలం పండించిన పంటకు మద్దతు ధర లభించకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అనంతరం తహశీల్దార్ కె.గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు గుత్తికొండ రామారావు, అట్లూరి వెంకటేశ్వరరావు, మద్దిపట్ల జగన్మోహనరావు, నాదెళ్ల శరత్ చంద్ర(బుజ్జి), గుత్తికొండ ప్రసాద్, వేమూరి రమేష్ బాబు, మేకా సతీష్, తెలుగుదేశం పార్టీ నేతలు మోర్ల రాంబాబు, రావి రత్నగిరి, గవిని శివరామకృష్ణ, గొరిపర్తి సుబ్బారావు, మోర్ల శివ, సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, పరుచూరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ఎస్ఆర్‌జిఇసి ప్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రోటరీ క్లబ్ గుడివాడ సౌజన్యంతో ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో ఎస్ఆర్‌జిఇసి ప్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. నిష్ణాతులైన ఎండోక్రినాలజీ వైద్యులు ఎం.అజయ్ రాజ్, జనరల్ మెడిసిన్ వైద్యురాలు కె.రోహిణి, ఎం.ఆర్.సి.పి. ఆర్థోపెడిక్ వైద్యులు పి.ప్రశాంత్, డి.ఎన్.బి. అవార్డు గ్రహీత, గైనకాలజీ వైద్యురాలు వై.శ్రీరోజా, కళాశాల సిబ్బందికి అవసరమైన పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యపరమైన, ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఉన్న వారికి సూచనలు, సలహాలు ఇచ్చామని ఎస్.ఆర్.జి.ఈ.సి. ఫ్యాకల్టీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వి.వి.కె.డి.వి.ప్రసాద్ తెలిపారు. వైద్య సహాయం అందించటానికి వచ్చిన వైద్యులందరూ రొటేరియన్స్ కావడం గమనార్హం. ఏర్పాట్లను అధ్యక్షులు రొటేరియన్ రమణ మూర్తి, కార్యదర్శి జి.నరేష్, డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ ఆర్.చౌదరి, రొటేరియన్, కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.వీరేంద్ర ఏర్పాటు చేశారు. కళాశాల సెమినార్ హాలులో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ.సి.జీ., 2డి ఇకో, ఆర్.బి.ఎస్ కౌంట్, పాక్షిక రక్త చిత్రం, మెరుగైన ఆరోగ్యానికి ఆహారపు నియమాలపై అవగాహన కల్పించారు. సుమారు 200 మంది సిబ్బంది వైద్యసేవలు పొందారని ఫ్యాకల్టీ క్లబ్ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఖాన్ తెలిపారు. అనంతరం వైద్య శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొన్న వైద్యులు, రొటేరియన్స్ ఎం.అజయ్ రాజు, కె.రోహిణి, పి.ప్రశాంత్, వై.శ్రీ రోజా లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ దుశ్శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, డైరెక్టర్ (ఏఅండ్ఎస్.ఏ) డాక్టర్ బి.కరుణ కుమార్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, ఫ్యాకల్టీ క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టర్ వై.ఆదిలక్ష్మి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏ.హెచ్ఎల్ స్వరూప్, కోశాధికారి డాక్టర్ పి.ఎస్.వి.శ్రీనుబాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు

లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్పస్వామి

ప్రజాశక్తి-కోడూరు

లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 20 సంవత్సరాలు పూర్తయిన శుభతరుణంలో 3వ స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత ఆన్లైన్ కోర్స్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి చెప్పారు. ఆయన ప్రజాక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. సమకాలీన పరిస్థితుల్లో ప్రపంచం మొత్తాన్ని ఒక్కటిగా చేసేది కేవలం ఇంగ్లీష్ భాష మాత్రమే అని ప్రముఖ ఆంగ్ల అధ్యాపకురాలు స్మార్ట్ ఇంగ్లీష్ ట్యుటోరియల్స్ వ్యవస్థాపకురాలు అనిత ఆధ్వర్యంలో ఈ స్పోకెన్ ఇంగ్లీష్ ఆన్లైన్ కోర్సు నిర్వహిస్తున్నామని వివరించారు.



గ్రామీణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు చదువు విషయములో ఎల్లప్పుడూ ముందంజలోనే ఉంటారన్నారు. కేవలం ఇంగ్లీష్ సరిగ్గా మాట్లాడలేక ఎన్నో ఉద్యోగాలు కోల్పోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం జరుగుతూనే ఉందన్నారు. కొంతమంది ఇంగ్లీష్ మాట్లాడగలిగి కూడా అందరి ముందు మాట్లాడటానికి ఆత్మవిశ్వాసం లేక ఇబ్బందిపడుతూ ఉండటాన్ని చూస్తూనే ఉన్నామన్నారు. ఇలాంటి వారందరికీ లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ తోడ్పాటుగా ఉండి ఇంగ్లీష్ భాషలో సులభతరంగా ప్రావీణ్యం పొందేందుకు సహకరిస్తుందని వివరించారు. మే నెల నుంచి స్కూల్, కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ఇంగ్లీష్ క్లాసులు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. కోర్స్ పూర్తయిన తర్వాత లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ తరుపున తమ సంస్థ తరపున స్పోకెన్ ఇంగ్లీష్ బుక్ ప్రతి ఒక్కరికీ ఉచితంగా అందిస్తామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, మోటివేషనల్ క్లాసులు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ ఆన్లైన్ కోర్స్ జాయిన్ అవ్వదలచుకున్న వారికి ఖచ్చితంగా స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ సిస్టమ్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీం సభ్యులు మాచర్ల నారాయణ, బడే నాని, బండే జయ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

20 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్


స్థానిక రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ దుహిత డెంటల్ క్లినిక్ వైద్యులు డాక్టర్ రమ్య 20 మందికి దంత పరీక్షలు నిర్వహించి తగు సూచన లిచ్చి పేస్టులు, మందులు పంపిణీ చేశారు. రాజమండ్రి గౌతమి నేత్రాలయం ఆప్టొమెట్రిస్ట్ తిరుపతి 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, ఇద్దరికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వారికి రాజమండ్రిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తామన్నారు. ప్రతి నెల 2వ బుధవారం నిర్వహించే వైద్య శిబిరంలో దంత పరీక్షలు, నేత్ర పరీక్షలు, 4వ బుధవారం నేత్ర పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు కారుమూరి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాఘవరావు, ట్రెజరర్ శంకర రావు, జాయింట్ సెక్రటరి బికె దుర్గారావు, యం సత్య నారాయణ, దుహిత డెంటల్ క్లినిక్ ఆఫీస్ ఇన్ ఛార్జ్ సుమంత్,గౌతమి నేత్రాలయం ప్రోగ్రాం మేనేజర్ భాను సతీష్ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మాకు నష్టపరిహారం ఇప్పించరూ...!

కలెక్టర్‌కు హైవే బాధిత రైతుల వేడుకోలు



ప్రజాశక్తి-నందిగామ: హైవే కింద తాము కోల్పోయిన భూములకు డబ్బులు ఇప్పించాలని నందిగామ శివారు అనాసాగరం గ్రామానికి రైతుల వేడుకుంటున్నారు. సేకరించిన సమాచారం మేరకు నందిగామ బైపాస్ రోడ్డు నిర్మాణం తరువాత సబ్ వే ల నిర్మాణం కోసం నందిగామ శివారు విజయవాడ రోడ్ వద్ద నుంచి అనాసాగరం శివారు వరకు కొంతమంది రైతుల నుంచి భు సేకరణ చేశారు. ఇది జరిగి దాదాపు మూడు సంవత్సరాల అవుతుంది. కాని రెవిన్యూ అధికారులు సర్వే బందాల ద్వారా సర్వే చేసి రైతులు కోల్పోయిన భూముల వివరాలు, చెలించ వలసిన నష్ట పరిహారం వివరాలను నందిగామ రెవెన్యూ అధికారులకు సూచించారు. అయినప్పటికీ నేటికీ కూడా స్థలాలు కోల్పోయిన 90 మంది రైతులకు నష్టపరిహారం అందలేదు. దీనికి తోడు గతంలో నందిగామ ఎంఆర్ఓ గా పనిచేసిన అధికారి రైతుల పట్ల నిర్లక్ష్యం కారణంగా సరి అయిన సమయంలో రికార్డులను విజయవాడ సబ్ కలెక్టర్ కు పెట్టకపోవడం వలన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. దీనికి తోడు ఆ అధికారి ఒక కమీషన్ ఏజెంటును ఏర్పాటు చేసుకుని రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు సైతం వచ్చాయి. ఈ నేపథ్యంలో తమకు సొమ్ములు ఇచ్చిన వారికి నష్టపరిహారం ఇప్పించారని ఆరోపణలు ఉన్నాయి. అప్పటి దళారి మాటా వినని వారికి ఎదో ... వంకతో తప్పడు సమాచారం ఇచ్చి నిలుపుదల చేయించారు. ఇదే సమయంలో ఆ ఎంఆర్ఓ ఒక కేసుకు సంబంధించి రివర్స్ లో పదవి బాధ్యతలు కు ఆర్డరు వచ్చి వెళ్ళిపోయి చాలా కాలం అయింది. ఈ నేపథ్యంలో నందిగామ ఆర్డీవో కార్యాలయం ఏర్పడి సబ్ డివిజన్ అధికారి వచ్చినప్పటికీ నేటి వరకు అనాసాగరం రైతులకు నష్టపరిహారం అందలేదు. గత ఎంఆర్ఓ కాలంలో డిప్యూటీ ఎంఆర్ఓ గా పనిచేసిన, ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి నేటికీ నిర్లక్ష్య చర్యల వల్లన ఇంత వరకు పరిహారం అందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అయితే అనాసాగరం గ్రామానికి చెందిన సుమారు 20 ముంది రైతులకు నష్టపరిహారం రావలసి ఉంది. ఇంత వరకు కాలికి బలపం కట్టుకుని నిత్యం ఎంఆర్ఓ కార్యాలయానికి తిరుగుతున్న పట్టించుకునే వారు లేరని, బుధవారం నాడు సాయంత్రం నందిగామ శివారు అనాసాగరం గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయానికి వస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుకు నేరుగా అధికారుల తీరుపై ఫిర్యాదు చేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. అలాగే నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లకు సైతం వినిపించేందుకు రైతులు సిద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారైనా జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏ ఎమ్మెల్సీ లు తమకు న్యాయం చేయాలని, మూడున్నర సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న తమ డబ్బులు తమకు ఇప్పించాలని కోరుతున్నారు.



ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్ పరీక్ష

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ ఎంసెట్ పరీక్ష విజయవంతం అయ్యిందని విద్యార్థుల శ్రేయసు కోసమే మోడల్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు చెప్పారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎంసెట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా విజయవాడ నగరంలోని కె.బి.యన్ కళాశాలలో బుధువారం మోడల్ ఎంసెట్ పరీక్షలు ప్రశ్న పత్రాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. నారాయణరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ ఈ మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు భయం పోతుందన్నారు. నగరంలో ఉన్న జూనియర్ కళాశాలు విద్యార్థులు అందరూ పాల్గొని మోడల్ ఎంసెట్ పరీక్షలు రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పశ్చిమ నగర అధ్యక్షుడు బాలు, తేజ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 45వ డివిజన్‌లో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమంలో డివిజన్‌లోని కబేళా ప్రాంతంలో ఉన్న స్థానికులు దోమల సమస్య ఎక్కువగా ఉందని దాని నివారణకు చర్యలు తీసుకోవాల్సిందిగా సమస్య చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం మలేరియా డిపార్ట్‌మెంట్‌వారి చేత ఆ ప్రాంతంలో దగ్గరుండి దోమల నివారణకు దోమల మందు, డంపింగ్ చెత్త పైన దోమల పొగ కొట్టించడం జరిగిందని 45వ డివిజన్ జనసేన నాయకులు బొమ్ము రాంబాబు తెలిపారు. డివిజన్ ప్రజలకు ఇలా ఎక్కడ సమస్య ఉన్నా జనసేన పార్టీ తరపున ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని బొమ్ము రాంబాబు తెలిపారు.

తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న బోరా నాగరాజు నిన్న అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. వారి భార్య అయిన బోర లక్ష్మికి వైయస్సార్ బీమా నిమిత్తం తక్షణ సహాయంగా రూ.10 వేలు కార్పొరేటర్ బోయి సత్యబాబు బుధవారం అందజేయడం జరిగింది. మిగిలిన రూ. 90 వేలు తర్వాత వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ బీమా కుటుంబ సభ్యులలో అందరికీ వర్తించే పాత విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సహజ మరణానికి రెండు లక్షలు భీమా పెంచాలని , 50 ఏళ్ల వయోపరిమితి నిబంధన సడలించి భీమా వర్తించే విధంగా విధానాలు మార్పు చేయాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



'మైనార్టీల పట్ల వారిది మొసలి కన్నీరు'

ప్రజాశక్తి-వన్‌టౌన్: మైనారిటీల గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన మహేష్‌లకు లేదని ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ గౌస్ మొహిద్దీన్ విమర్శించారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సెంట్రల్ హజ్ కమిటీ నిర్ణయించే హజ్ యాత్రికుల టికెట్ ధరల విషయంలో రాష్ట్ర హజ్ కమిటీ పాత్ర ఏమీ ఉండదన్నారు. మైనారిటీ పక్షపాత వైసిపి ప్రభుత్వం ధరల తగ్గింపు విషయంలో కేంద్రంతో మాట్లాడిందన్నారు. ఒక వేళ కేంద్రం తగ్గించని పక్షంలో రాష్ట్రమే భరిస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తరుపున డిప్యూటి సిఎం అంజాద్ బాషా చెప్పడం జరిగిందన్నారు. బిజెపితో పొత్తులో ఉన్న జనసేన మహేష్ మైనారిటీ ఓట్ల కోసం కపట ప్రేమను చూపిస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఇక ఏ ఎండకు ఆ గొడుగు పట్టే జలీల్ ఖాన్ మళ్ళీ ఎమ్మెల్యే సీటు కోసం చంద్రబాబును పొగుడుతూ వైఎస్ జగన్‌ని దూషిస్తున్నారని విమర్శించారు.



భూముల పరిశీలన

ప్రజాశక్తి -నందిగామ

నందిగామ శివారు అనాసాగరం గ్రామానికి చెందిన వ్యవసాయ భూములు 2021 సంవత్సరం తొలకరి పంటలు సందర్భంగా మునేరు కు వచ్చిన వరదలు కారణంగా కోతకు గురై పంటతో పాటు వ్యసాయ భూమిని మునేరు లో కలుపుకుంది. ఈ నేపథ్యంలో దాదాపు పది నుంచి పదిహేను మంది రైతులు భూమి నష్టపోయారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. మొండితోక జగన్ మోహన్ రావు రైతులతో కలిసి స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. రైతులకు సంబందించిన వివరాలు సేకరించి నివేదికలను పంపించామని ఆదేశించారు. ఇది జరిగి సుమారుగా రెండు సంవత్సరాలు అవుతున్నా నేటికీ భూమి కోల్పోయిన రైతులకు పరిహారం అందలేదు. అనాసాగరం గ్రామానికి జిల్లా కలెక్టర్ దిలీరావు వస్తున్న సందర్భంలో ఆ రైతు తమ గోడు వెళ్ళబోసు కునేందుకు సిద్దం అవుతున్నట్టు సమాచారం.

మొదటిపేజీ తరువాయి

పంపిణీకి 50 వేల టిడ్కో ప్లాట్లు

గుడివాడలో మెగా టౌన్‌షిప్ నిర్మాణమయ్యేలా పరిరక్షించిన గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), అధికార యంత్రాంగాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా త్వరలో గుడివాడలోని లబ్ధిదారులకు ఫ్లాట్లను అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మండలి హనుమంతరావు, పాలెటి చంటి పాల్గొన్నారు.

సుందరరావు ఆకస్మిక మృతి

ఆయన యుటిఎఫ్ సంస్థకు ఎంతో కృషి చేశారన్నారు. ఆద్యంతం ఉద్యమ ప్రస్థానం, సంఘ సేవలో ఏ.కె.యస్. జీవితం గడిపారని గుర్తుచేశారు. మంగళవారం కూడా ఎన్‌టిఆర్‌జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి పలు సమస్యలను ప్రాతినిధ్యం చేశారని గుర్తుచేశారు. రాత్రి 11 గంటల సమయంలో ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. భౌతిక కాయాన్ని గురువారం ఉదయం 7 నుంచి 7.30 గంటల వరకు విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయ ఆవరణలో ఉంచనున్నట్లు తెలిపారు. ఆయన మరణం యుటిఎఫ్ సంఘానికి ఉద్యమానికి తీరని లోటని పలువురు నేతలు పేర్కొన్నారు. **విస్సన్నపేట :** స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో అక్కినేని కృష్ణసుందరావు సంతాప సభ బుధవారం సాయంత్రం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.భవానీ, పి.వీర కోటి, విస్సన్నపేట అధ్యక్షులు కె.చైతన్య, రెడ్డిగూడెం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కృష్ణ సుందరరావు సంఘం పట్ల అంకితభావంతో, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసేవారని అన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం

పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ పి.రాజబాబు



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజబాబు, ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు మరింత మెరుగ్గా పరిష్కారం చూపించేందుకు వీలుగా ఇప్పటికే ఉన్న స్పందనతో పాటు జగనన్నకు చెబుదాం పేరుతో మరో కొత్త వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశపు హాలులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడైనా, ఏ సమస్యకైనా ప్రయత్నం చేసినా పని జరగని పరిస్థితి ఉంటే వాటికి పరిష్కారం చూపేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ఇదో మంచి వేదిక అవుతుందన్నారు. ఎక్కడా పరిష్కారం కాని సమస్యల్ని పరిష్కరించుకునేందుకు అర్జీదారులు నేరుగా 1902 కు ఫోన్ చేయాలని సూచించారు. వివక్షకు తావులేని వ్యవస్థ తీసుకురావాలని ప్రభుత్వం విప్లవాత్మక అడుగులు వేసిందన్నారు. అందులో భాగంగానే స్పందన కార్యక్రమం అమలు చేశామన్నారు. స్పందన కంటే మెరుగ్గా ఉండేలా జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభమైనట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలు, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో అర్జీలు నమోదు చేసుకునే అవకాశం ఇప్పటికే ఉందన్నారు. అపెక్స్ కమిటీ, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. 'జగనన్నకు చెబుతాం (జేకేసీ) ప్రోగ్రాం కింద సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.లక్ష్మీషాను జిల్లాకు ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగతంగా ఎవరికైనా సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించాలనే ఉద్దేశంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైఎస్సార్ పెన్షన్ కానుక లేదా రేషన్ కార్డు పొందడం వంటి విషయాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా లేదా ప్రభుత్వ పథకాలు అందుకోవడంతో ఏవైన సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నంబరు 1902కు ఫోను చేయొచ్చునన్నారు. రెవెన్యూ సమస్యలు లేదా ప్రభుత్వ సేవలకు సంబంధించిన సమస్యలను కూడా తెలియజేయొచ్చునన్నారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, విలేజ్ క్లినికల్ తదితర కార్యాలయాల పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులు నెలలో రెండుసార్లు జిల్లాను సందర్శిస్తారన్నారు. జిల్లాకు అపెక్స్ కమిటీలో రెవెన్యూ తరపున కలెక్టర్ గా తాను, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో సభ్యులుగా ఉంటామన్నారు. పోలీస్ వ్యవహారాలకు సంబంధించి ఎస్పీ (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) ఉంటారని తెలిపారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం, డివిజన్ స్థాయిలో ప్రతి గురువారం, జిల్లా స్థాయి ప్రతి శుక్రవారం, అపెక్స్ స్థాయి సమావేశం ప్రతి సోమవారం జరుగుతుందని వివరించారు. ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించేందుకు మచిలీపట్నం వస్తున్నారన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ పి.జాషువా మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించి పోలీస్ సంబంధిత కేసులలో ఒక రోజు నుంచి వారం రోజుల వ్యవధిలో పరిష్కారం చూపించాల్సి ఉందన్నారు. ముందుగా ఫిర్యాదారులు తమ పరిధిలో గల పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, డిఎస్‌పి పరిధి తర్వాత తన వద్దకు సంబంధిత కేసు రావాలన్నారు. దీనిని పర్సుయింగ్ అండ్ మానిటరింగ్ యూనిట్ (పిఎంయు) అంటారని తెలిపారు. ఒక పౌరుడు ఏదైనా సమస్యతో జగనన్నకు చెబుదాం పోర్టల్‌ను సందర్శిస్తే కేవలం ఒక్క గంటలో సంబంధిత స్టేషన్ ఆఫీసర్‌కు అర్జీదారిని సమస్యను తెలియచేసి ఆ సమస్యను వెంటనే పరిశీలించి చట్టపరమైన పరిష్కారాన్ని 24 గంటల్లోపు అన్వేషించాలని సూచిస్తామన్నారు. ఫిర్యాదు దారుడు సంతప్తి చెందారా ? లేదా అనే విషయం ఒక రోజు తర్వాత సమాచారం సేకరిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

200 రోజులు పనులు కల్పించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మచిలీపట్నం మండలం మంగినపూడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం



ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా చౌటుపల్లి రవి మాట్లాడుతూ 2020-21లో 7.55 కోట్ల కుటుంబాలు ఉపాధి పనులు చేయగా 2022-23లో ఏడాదికి 1.36 కోట్ల కుటుంబాలకు తగ్గిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి బి.సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జయరావు పాల్గొన్నారు. **గన్నవరం :** ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం గన్నవరం మండలం సూరంపల్లి పంచాయతీ కార్యాలయంలో అధికారులకు ఉపాధి కూలీలు వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, బెజవాడ తాతబ్బాయి ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికులు ఆందోళన జరిపారు. ఉపాధి కూలీ రేఖలను రోజుకు రూ.600 వచ్చేలా చూడాలని, 200 రోజులు పని దినాలు చూపించాలని, కూలీలకు పనిముట్లు అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఉపాధి పథకం లేకుండా పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి వ్యతిరేకంగా అందరూ ఉద్యమించాలని మల్లంపల్లి ఆంజనేయులు కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.వెంకటేశ్వరరావు, కొండలరావు, కడవకొల్లు శ్రీనివాసరావు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

'దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం'

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బొమ్ములురు గ్రామం కొయ్యూరు అడ్డరోడ్డు సెంటర్‌లో గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ సహకారంతో కృష్ణాజిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం బాపులపాడు మండల ఎంపీపీ ఎర్రగొర్ల నగేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రాష్ట్ర నాటకంగా డైరెక్టర్ నక్కా గాంధీ మాట్లాడుతూ వేసవి దాహార్తి తీర్చేందుకు వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది ప్రయాణికులకు, విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాలకు, పనుల కోసం వచ్చి పోయే వారికి నీటి కొరత లేకుండా చేయడం, ఆసుపత్రికి వచ్చి వెళ్లేవారికి చలి వేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకొచ్చిన యర్రం శెట్టి రామాంజనేయులు కి అభినందనలు తెలిపారు. గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి గన్నవరం శాసనసభ్యులు వంశీ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గండేపూడి రాణి, గన్నవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పసుపులేటి మురళి, ఓగిరాల గ్రామ గ్రామ పార్టీ నాయకుడు కగ్గా డేవిడ్, బొమ్ములూరు గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి హృదయరాజు, గ్రామ పార్టీ సచివాలయ కన్వీనర్ పోలిమెట్ల రవి, గ్రామ మాజీ సర్పంచ్ రాపర్ల మురళి, మట్టా వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు మునునూరి కృష్ణారావు, వై వి ఆర్ యూత్, గ్రామ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బందరు డిఎస్‌పిగా వై.మాధవరెడ్డి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

బందరు డిఎస్పీగా వై.మాధవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా అమలాపురం ఎస్డిపిఓగా పనిచేస్తున్న మాధవరెడ్డిని బందరు బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. బందర్ డిఎస్పీగా పని చేస్తున్న మాసుం బాషా బదిలీ కాగా ఆయన స్థానంలో మాధవరెడ్డి బాధ్యతలు అందుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ పి జాషువాను మాధవరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. బందర్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మాధవరెడ్డిని ఎస్పీ జాషువా అభినందించారు. బందర్ సబ్ డివిజన్లోని సిఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది డీఎస్పీకి ఘన స్వాగతం పలికారు.



గన్నవరం మండలం సూరంపల్లి పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న వ్యకాస నాయకులు

జిల్లా ఎస్ఇబి ఎఎస్‌పిగా పిఎన్ రాహుల్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్



కృష్ణా జిల్లా స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీగా పి.ఎన్ రాహుల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూపు -1 ద్వారా సెలెక్ట్ అయి ట్రైనింగ్ నిమిత్తం కృష్ణాజిల్లాకు వచ్చిన ఆయనకు సెబ్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలను అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ పి జాషువాను ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎస్పీ జాషువా రాహుల్ అభినందించారు.

గారపాడులో బోర్‌వెల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు

గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ మౌఖిక ఆదేశాలను అనుసరించి ఉంగుటూరు మండలం గారపాడు గ్రామంలో ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాటుచేసిన బోర్‌వెల్‌ను ఎంపీడీవో శేషగిరిరావు బుధవారం ప్రారంభించారు. మండల పరిషత్ సాధారణ నిధులకు జమ చేయబడిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన గ్రాంట్ క్రింద రోటరీ బోర్ వెల్ అంచనా రూ.4.50 లక్షలు విలువతో సబ్‌మెర్సిబుల్ పంపు సెట్, పైప్ లైన్ అంచనా రూ.3.50 లక్షల విలువతో పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు.

వాకర్లకు రాగి జావ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలోని సాయంత్రపు నడక దారులకు, ఆటలు ఆడే విద్యార్థులకు 200 మందికి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాగి జావ అందజేశారు. ఎయిర్ పోర్ట్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.ఎన్.స్వామి ప్రారంభించారు. దీనికి వాకర్లు ఎస్.రామారావు, కె.మాధవీ లక్ష్మి, ఎన్.రామమోహనరావు, ఎ.దుర్గాప్రసాద్ వితరణ చేశారని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మదుపల్లి బాలకృష్ణమూర్తి చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వీసం ప్రసాదరావు, ట్రాక్ ఇన్‌ఛార్జి షేక్ మున్వర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి,



మాట్లాడుతున్న వలి

వాలంటీర్లకు పర్యావరణం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ వలి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాలని ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వాడకం ఎక్కువ అవ్వటంతో పర్యావరణానికి హాని కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సెక్షన్ ఆఫీసర్ శివకుమార్, కోడూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి యలవర్తి సుబ్రమణ్యం, కోడూరు మండల సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మండపం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం

హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రూ.2 లక్షల వ్యయంతో దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు, అరుణ దంపతులు స్వంత నిధులతో నిర్మించనున్న ముఖ మంటపం నిర్మాణం నిమిత్తం బుదవారం ఉదయం శంకుస్థాపన చేశారు. అలాగే గాలి గోపురం ముందు దాత కేతినీడి తేజోమూర్తి నిర్మించనున్నషెడ్డుకు సైతం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, ఫౌండర్ ట్రస్టీ తవ్వా పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



బందోబస్తు ఏర్పాట్లలో అలసత్వం వద్దు : సిపి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఈ నెల 12 నుండి 17 వరకు రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చండీ, రుద్ర, రాజ శ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం పురస్కరించుకొని చేస్తున్న భద్రత ఏర్పాట్లపై ఈ రోజు బుధవారం నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ ఆరు రోజుల పాటు విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మహా యజ్ఞ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు. బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి లోపాలు జరగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని స్టేడియం, స్టేడియం పరిసర ప్రాంతాలలో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ పరంగా ఎటువంటి ఇబ్బందులు ,ప్రమాదాలు, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ డిసిపి విశాల్ గున్ని, సెంట్రల్ ఏసిపి పి.భాస్కరరావు, ట్రాఫిక్ ఏసిపి జే.వెంకట నారాయణ, మాచవరం ఇనిస్పెక్టర్ గుణరాం తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో ఇద్దరికి జైలు

ప్రజాశక్తి-విజయవాడ: ఇబ్రహీంపట్నం కొండపల్లికి చెందిన నామాల నాగరాజు, కటికల మోహన్ కష్ణ ఏ నానిలపై బంగారపు నగలు చోరీ నేరం ఋజువైనందున బుధవారం స్థానిక నాల్గవ ఆడిషనల్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ ఎస్.కోమలవల్లి నిందితులకు ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 4 వేలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం రాయనపాడు, అలాగే జూపూడి గ్రామాల్లో బంగారం నగలు చోరీ చేసిన కేసులో నాగరాజుకు, మోహన్‌కృష్ణకు మెజిస్ట్రేట్ శిక్ష విధించారు.

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 45వ డివిజన్‌లో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమంలో డివిజన్‌లోని కబేళా ప్రాంతంలో ఉన్న స్థానికులు దోమల సమస్య ఎక్కువగా ఉందని దాని నివారణకు చర్యలు తీసుకోవాల్సిందిగా సమస్య చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం మలేరియా డిపార్ట్‌మెంట్‌వారి చేత ఆ ప్రాంతంలో దగ్గరుండి దోమల నివారణకు దోమల మందు, డంపింగ్ చెత్త పైన దోమల పొగ కొట్టించడం జరిగిందని 45వ డివిజన్ జనసేన నాయకులు బొమ్ము రాంబాబు తెలిపారు. డివిజన్ ప్రజలకు ఇలా ఎక్కడ సమస్య ఉన్నా జనసేన పార్టీ తరపున ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని బొమ్ము రాంబాబు తెలిపారు.

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను బుధవారం దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గేష్ కుమార్ , డీఈ కష్ణంరాజు, ఏఈ నాగేంద్ర కుమార్ తదితరులు అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు వారితో కలిసి ఆలయ అభివద్ధి పనులను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా అభివద్ధి పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో దేవాదాయ శాఖ మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో అభివద్ధి పనులు చేపట్టారు.

12న విభావా సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మొగల్రాజపురంలోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన 'విభావా-2023' సాంస్కతిక పోటీలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. మొగల్ రాజపురంలోని కళాశాల కాన్ఫరెన్స్ హల్ నందు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విభాగాల విద్యార్థులకు ప్రత్యేకంగా సాంస్కతిక పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. టెక్నికల్ క్విజ్,పేపర్ ప్రెజెంటేషన్, కోడింగ్ అండ్ డీకోడింగ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, మిస్టర్ అండ్ మిస్ విభావ, ఇడియోగ్రఫీ, ఈ-వేస్ట్ మేనేజ్మెంట్, గ్రూప్ డాన్స్, అంశాలలో పోటీలు జరుగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిఎ కళాశాల విద్యార్థులు, ఎం ఎస్సిసి కంప్యూటర్ సైన్సు విద్యార్థులు, ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొన వచ్చని



తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి. బాబూ రావు, కంప్యూటర్ సైన్స్ విభాగపు అధిపతి , కన్వీనర్ టీ. ఎస్. రవి కిరణ్, సాయిరామ కష్ణా, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

మేజర్ జనరల్ రాకేష్ మనోచ



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: తెలంగాణ మరియు ఆంధ్ర సబ్ ఏరియా సికింద్రాబాద్ మేజర్ జనరల్ రాకేష్ మనోచ బుధవారం విజయవాడ నగరంలోని మాజీ సైనికుల కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీంకు సంబంధించిన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మాజీ సైనికులు అందిస్తున్న హెల్త్ స్కీం గురించి ఆఫీస్ ఇంచార్జ్ కల్నల్ రావు ను అన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాజీ సైనికులకు అన్ని ఫలాలు అందించేందుకు తన వంతు కషి చేస్తానని సికింద్రాబాద్ మేజర్ జనరల్ రాకేష్ మనోచ మాజీ సైనికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ (నెక్సా) ప్రెసిడెంట్ జి.శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో మేజర్ జనరల్ రాకేష్ మనోచ కు తమ సమస్యలపై ఆయన కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి పనికి సికింద్రాబాద్ వెళ్లవలసి వస్తుందని, సికింద్రాబాద్ తరహాలో విజయవాడ, గుంటూరు కలిపి ఒక సబ్ ఏరియా బ్రాంచ్ పెట్టాలని కోరారు. మనోచ స్పందిస్తూ మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు (జనరల్ సెక్రెటరీ), కె.వి గుప్తా (ట్రెజరర్), ఎస్కే కాసిం వల్లి, ఎం.హెచ్.ఆర్ గుప్తా, రామాంజనేయులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు మిలియన్ల మార్కును అధిగమించిన ఎయిర్‌టెల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఎయిర్‌టెల్ తన 5జి నెట్‌వర్క్‌లో రెండు మిలియన్ల కస్టమర్ల మార్కును అధిగమించినట్లు భారతి ఎయిర్‌టెల్ ఎపి అండ్ తెలంగాణ సీఈవో శివన్ భార్గవ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ట్రాఫాస్ట్ ఎయిర్‌టెల్ 5జి ప్లస్‌సేవలు అందుబాటులోకి వచ్చిన మొదటి దశలోనే 150కిపైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెలుగు మాట్లాడే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎయిర్‌టెల్ 5జి ప్లస్ సేవలను వేగంగా అందిస్తున్నామన్నారు. రానున్న కాలంలో మరిన్ని సేవలను అందించనున్నట్లు తెలిపారు.

'జగనన్నకు చెబుదాం' పై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ : ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు ఎదురయ్యే వ్యక్తిగత సమస్యలకు మెరుగైన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన 'జగనన్నకు చెబుదాం' 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తూ పారదర్శకమైన సేవలను అందిస్తుందన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలను మరింత సంతృప్తి స్థాయిలో పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్నకు చెబుదాం' 1902 టోల్ ఫ్రీ ద్వారా నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకునే అవకాశం కల్పించారన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన వ్యక్తిగత ఇబ్బందులను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం కల్పించారన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం : కాళీ



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మత్స్యకారుల సంక్షేమం కోసం రెండేళ్లలో ఎన్నో సేవలు చేశామని ది కృష్ణా ఎన్‌టిఆర్ జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ నడకుదిటి కాళీ తెలిపారు. డైరెక్టర్‌గా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు మత్స్యకారులు బుధవారం పటమటలంకలో వైసిపి నాయకులు వల్లూరు ఈశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కాళీ మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు వేలాది మంది మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానని పేర్కొన్నారు. మత్స్యకారులకు పెన్షన్లు, వీధి వ్యాపారులకు ద్విచక్ర వాహనాలుఅందించామని తెలిపారు. అలాగే కృష్ణానదిలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన పరిహారాన్ని అందించే విషయంలో కృషి చేస్తున్నామని తెలిపారు. పటమటలంక సొసైటీ మార్కెట్లో వ్యాపారులకు సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. మత్స్యకారుల సేవే పరమావధిగా పనిచేస్తున్నామని తెలిపారు. పేద మత్స్యకారులు చనిపోయిన సమయంలో వారి కుటుంబాలను ఆదుకుంటున్నామని వివరించారు. తనకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ,వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, బొప్పన భవకుమార్, వల్లూరు ఈశ్వరప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాళీని అభినందించిన వారిలో నడకుదిటి శ్రీనివాస్, వల్లభనేని నాగేంద్రరావు, సైకం శ్రీనివాసరావు, సైకం నరహరి తదితరులు ఉన్నారు.

ప్రతి నలుగురిలో ముగ్గురికి నోమోఫోబియా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రతి నలుగురిలో ముగ్గురికి నోమో ఫోబియో వుందని ఒప్పో సిఎంఓ దమయంతి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ ఉపకరణం బ్రాండు అయిన ఓప్పో, విశ్లేషణా సంస్థ అయిన కౌంటర్‌పాయింట్ సమన్వయంలో బ్యాటరీ ఉత్కంఠగా అనిపించే నోమో ఫోబియాపై ఒక వినియోగదారు అధ్యయనాన్ని విడుదల చేసిందని తెలిపారు. ఇండియాలో ప్రతి నలుగురిలో ముగ్గురు వ్యక్తులు తమ స్మార్ట్ ఫోన్ నుండి తాము విడిపోతామేమో అనే భయం అయిన నోమో ఫోబియా కలిగి ఉన్నట్లుగా ఈ నివేదిక తెలియచేసింది అని తెలిపారు. నోమోఫోబియా అనే శీర్షిక గల నివేదికలో, ఈ ఫోబియా కలగడానికి, అయిపోతున్న బ్యాటరీలు ఎలా ప్రధాన కారకాంశాలు అవుతున్నాయో అర్థం చేసుకోవడానికి ఇది వినియోగదారుల మనోభావాలను పరిశోధించిందని పేర్కొన్నారు.

సోనీ ఎ80ఎల్ టివిలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

సోనీ నుండి సరికొత్త బ్రావియా ఎక్స్ఆర్ ఎ89ఎల్ ఓఎల్ఈడీ సిరీస్ టివిలను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సోనీ సెంటర్ ప్రతినిధి ఈశ్వర్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఈ సిరీస్ టీవీలు కాగ్నిటివ్ ఎక్స్ఆర్ ప్రాసెసర్‌తో లభిస్తాయన్నారు. ఎక్స్ఆర్ఓఎల్ఈడీ కాంట్రాస్ట్ ప్రో, ట్రిల్యూమినస్ ప్రో సాంకేతికత ప్రత్యేకత అన్నారు. సూపర్ ఫ్లూయిడ్ గూగుల్ టీవీ యైజర్, ఒన్‌స్లేట్ డిజైన్, మెటల్ ఫ్లెస్, వంటి సాంకేతికతతో కూడిన టీవలు వీక్షకులను అలరిస్తాయన్నారు. నూతన మోడల్ టీవీలు అన్ని సోనీ సెంటర్లలోనూ, ప్రధానమైన ఎలక్ట్రికల్ స్టోర్లులో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

51 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ

రెండవ, ఐదవ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 51 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను బుధవారం న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా, మేజిస్ట్రేట్ ఏడుగురిలో ఒకొక్కరికి రూ.15 వేలు జరిమానా, మిగిలిన 44 మందిలో ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి జైలుకు వెళితే విద్యార్థులు వారికి ఉద్యోగ అవకాశాలు, ఫారెన్ పాస్ పోర్ట్ వంటి విషయాలలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి ఉంటుందని నగర సిపి కాంతిరాణాటాటా హెచ్చరించారు.